# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, అక్టోబర్ 4, 2023 పేజీలు :




## దేశానికే ఆదర్శంగా
# తెలంగాణ గ్రామాలు

- -గ్రామాల్లో అభివృద్ధి పరుగులు
- -పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపు రేఖలు మార్చిన సీఎం కేసీఆర్
- -పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,
- -శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే అరూరి
- -ఘన స్వాగతం పలికిన ఆయా గ్రామాల ప్రజలు





**వరంగల్, అక్టోబర్ 3, మనం ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గ్రామాల రూపు రేఖలు మార్చిన దార్శినికుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్, బండా అవుతపురం, దివిటిపల్లి, రామవరం, దమ్మన్నపెట గ్రామాల్లో 10 కోట్ల 41 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, వైకుంఠధామం, బీటీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలకు, అంతర్గత సీసీ రోడ్లకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, కోలాటలు, డిజే పాటలతో సందడి చేశారు. ఈ సంర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ -మిగతా 2లో

## ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా వారియర్స్‌కు
# అందే విధంగా కృషి చేస్తా

- -రెండు మాసాలు కష్టపడి పని చేయాలి
- -మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** ప్రజా సంక్షేమ ప్రభుత్వ పథకాలను స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని సోషల్ మీడియా వారియర్స్ కుటుంబాలకు అందే విధంగా నా వంతు సహకారం అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్లో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోషల్ మీడియా వారియర్స్ రాష్ట్ర కన్వీనర్, వై సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి సోషల్ మీడియా ఎంతో ఉపయోగపడుతుందని అందుకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని వారియర్స్





కృషి చేస్తున్నారని రానున్న రెండు నెలలు ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇట్టి పథకాలలో మొదటి ప్రాధాన్యత దళిత బంధు గృహలక్ష్మి, బీసీ బందు మైనార్టీ ఇలాంటి పథకాలను తప్పకుండా మీ కుటుంబాలకు చేరే విధంగా కృషి చేస్తానని అందుకు తప్పకుండా నా వంతు సహకారం ఉంటుందని ఆయన అన్నారు ఇప్పటికే కొన్ని గ్రామాలలో తండాలలో కడియం శ్రీహరికి ఓట్లు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు చేయడం అంటే మనము కొంత ప్రజల్లోకి వెళ్లి మంచి పనులు చేశామని అర్థమవుతుందని అందుకు సోషల్ మీడియా ఎంతో ఉపయోగపడిందని ఆయన గుర్తు చేశారు. కొన్ని పార్టీల నాయకులు -మిగతా 2లో

# కేటిఆర్ పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి



**వరంగల్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హనుమకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు శంఖుస్థాపనలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ ఈ నెల 6 వ తేదీన విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా మంగళవారం మధ్యాహ్నం కాకతీయ వైద్య కళాశాల నందు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సిపి చర్చించారు. అనంతరం రంగంపేటలో నూతనంగా పోలీస్ భరోసా కేంద్రం భవనం తోపాటు, లబ్ధిదారులతో చింతల్ ప్రాంతంలో నిర్వహించబడే బహిరంగ ప్రదేశాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సందర్శించే సమయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లతో పాటు, అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగ సభా ప్రాంగణం వద్ద చేపట్టాల్సిన బందో బస్తు, వాహన పార్కింగ్, మంత్రి సభాస్థలికి చేరుకునేందు ప్రయాణించే మార్గాల్లో పోలీస్ బందోబస్తు, అలాగే సభా స్థలికి ప్రజలు ఏఏ మార్గాల గుండా చేరుకోవాల్సి వుంటుందనే మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, బహిరంగ సభ -మిగతా 2లో

## ఎన్నికల్లో
# సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 3, మనం న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని జిడబ్ల్యూఎంసీ కమిషనర్, 106 వరంగల్ తూర్పు ఈఆర్ఓ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో 106 వరంగల్ తూర్పు నియోజకవర్గ సెక్టోరల్ అధికారుల సెక్టోరల్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు విధులు, బాధ్యతలు అత్యంత ప్రధానమైనవని, నిబద్ధతతో సమర్థ వంతంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులలైన టాయిలెట్స్, ర్యాంప్, లైటింగ్ తదితర పరిశీలించి సత్వర చర్యలకు నివేదికలు అందించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఆయా పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా కమ్యూనికేషన్ సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్ళడానికి -మిగతా 2లో

### దేశానికే ఆదర్శంగా

# తెలంగాణ గ్రామాలు



**మొదటి పేజీ తరువాయి....** అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తున్నాయి రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా ఉన్నారు దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్, దళితబంధుతో దళితులు ఆర్థికంగా ఎదుగుతున్నారు కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్ ది, మహిళా సంక్షేమం, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నాం, పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోంది పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేస్తున్నారు, అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుచున్నాయి, సీఎం కేసీఆర్ కి అండగా ఉండి మరోసారి బిఆర్ఎస్ పార్టీ గెలిపించుకుందాం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శిగా నిలుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేటిఆర్ పర్యటన బందోబస్తు

# ఏర్పాట్లను పరిశీలించిన సిపి



**మొదటి పేజీ తరువాయి.....** నిర్వహించే సభాస్థలి మ్యాప్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. సమీక్షలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, వరంగల్, ట్రాఫిక్, క్రైమ్స్ ఏసిపి లు బోనాల కిషన్, భోజరాజు, మల్లయ్య, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సువర్ణ, సంజీవ్, వెంకన్న, శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష





**-కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు స్వచ్ఛందగా ముందుకు వస్తున్న యువత....**
**-రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే నిదర్శనం....**
**-బిఆర్ఎస్ పార్టీకే రాష్ట్ర ప్రజల మద్దతు... సీఎం కేసీఆర్**
**-నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**వరంగల్ రూరల్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ మనవీయ కోణంలో పరిపాలన సాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణ సుమారు 500 మందితో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయుడు పంపు నుండి తిమ్మాపూర్ వరకు కోలాటలు, డప్పు చెప్పుల్లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలకు నిదర్శనమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన బిఆర్ఎస్ అధికారంలోకి రావడన్ని అడ్డుకోలేరని వెల్లడించారు. వర్దన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వర్దన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే కాకుండా ప్రతీ గడకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. అంతే కాదు తనను నమ్మి వచ్చిన ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు వనం రెడ్డి, జైపాల్ రెడ్డి, రైతు బందు కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి, 43 డివిజన్ కార్పొరేటర్ అరుణ - విక్టర్, సీనియర్ నాయకులు సదానందం, రాములు, డివిజన్ ప్రెసిడెంట్ స్పందన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా వారియర్స్‌కు

# అందే విధంగా కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి.....** మనపై బురద చల్లే ప్రయత్నం చేస్తారని వ్యతిరేకంగా వార్తలు పెడతారని వీటన్నింటిని మనం ఒక విధానపరంగా చూడాలని వారిపైన లేనిపోని అవాక్కులు చవాకులు వాడ రాదని అన్నారు రానున్న రెండు మాసాలలో తప్పకుండా ఎన్నికలు వస్తాయని ఎన్నికలలో ప్రతి గ్రామంలో సోషల్ మీడియా కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వెళ్లే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అనేక ప్రజా పంపిణీ కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే పనులను చేశారని అట్టి పనులను రాష్ట్రవ్యాప్తంగా మనకు సోషల్ మీడియా ఉపయోగపడుతుందని అయితే గ్రామాలకు వెళ్లే విధంగా ఇక్కడే నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవగాహన కల్పించేందుకు రాష్ట్ర కన్వీనర్ సతీష్ రెడ్డి మీ ముందుకు వచ్చాడని తప్పకుండా ఆయన చెప్పే విషయాలను శ్రద్ధగా వినాల్సిన అవసరం ఉన్నదని వారన్నారు. అనంతరం సతీష్ రెడ్డి రెండు గంటల పాటు సోషల్ మీడియా పై తప్పుడు వార్తలను అనుకూల వార్తలను ఎలా ఉండాలి అంటూ వారికి విపులంగా వివరించారు సోషల్ మీడియా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు కడియం శ్రీహరి సతీష్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు వెంకన్న, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివునిపెల్లి ఎంపిటిసి లతా శంకర్, ధర్మసాగర్ మండలం నాయకులు శరత్, నెమలిగొండ ఎంపీటీసీ రజాక్ యాదవ్, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి యాకుబ్ పాషా, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కోతి రాములు, కడియం యువసేన అధ్యక్షులు నాగరాజు లతోపాటు నియోజకవర్గంలోని కడియం యువసేన నాయకులు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం



**మొదటి పేజీ తరువాయి....** సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరల్ అధికారి ఎన్నికలకు సబంధించిన అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవిఎం మొబైల్ డేమోన్స్ట్రేషన్ జరుగుతుందని, ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వరాదన్నారు. అందరూ సమష్టిగా విధులు నిర్వర్తించాలని ఆన్నారు. ఈ సమావేశంలో బల్దియా సెక్రెటరీ విజయలక్ష్మి, తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటించే ప్రాంతాలను పరిశీలించిన మేయర్, కమిషనర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** ఈ నెల 6 న మంత్రి కేటీఆర్ గ్రేటర్ వరంగల్ లో పర్యటించే ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం పరిశీలించి పటిష్ఠ ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు.

## కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, మేయర్



**వరంగల్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హన్మకొండ జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండ లోని జక్రియ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, రాష్ట్ర మైనారిటీ ఛైర్మెన్ ఇంతియాజ్, రాష్ట్ర ఖాధి బోర్డ్ సంస్థ ఛైర్మెన్ యుసఫ్ జాహెధ్, కుడా ఛైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ లను అతిథులతో కలిసి లబ్ధి దారులకు మేయర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ అజీజ్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, కార్పొరేటర్లు ఇమ్మడి లోహిత, మానస రామ్ ప్రసాద్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవిత కిషన్, రంజిత్ రావు, సోదా కిరణ్, చెన్నం మధు, ఎలుకంటి. రాములు తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్లో ఐఈఈఈ డే-2023 వేడుకలు







**హసన్‌పర్తి, అక్టోబర్ 3, మనం న్యూస్ :** ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ) కిట్స్ వరంగల్ స్టూడెంట్ బ్రాంచ్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు), ఐఈఈఈ డే-2023 ని అక్టోబర్ 3, 2023 న జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. దీని ఉద్దేశ్యం అడ్వాన్సింగ్ టెక్నాలజీ మానవత్వం కోసం అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ కార్యదర్శి, కరస్పాండెంట్ కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఐఈఈఈ డే ని సాంకేతిపరమైన విజ్ఞానం కోసం నిర్వహించినందుకు అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ డే-2023 ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఐఇఇఇ సభ్యులతో జరుపుకోనున్న ఐఈఈఈ డే-2023 కి సంబంధించి ఇంజినీరింగ్ విద్యార్థి సంఘానికి అవగాహన కల్పించారు. మెరుగైన రేపటి కోసం సాంకేతికతను ఉపయోగించుకునే ఆలోచనలపై సహకరించడానికి గౌరవనీయమైన సభ్యులు చేరారు. అతను ఐఈఈఈ హార్డ్‌వేర్ డొమైన్ ఆధారంగా నూతనపోకడల కలిగించే సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, "ప్రపంచం కొత్తదనం నుండి ప్రయోజనం పొందుతున్నప్పటికీ, ఐఈఈఈ తదుపరి సాంకేతిక నూతనపోకడలపై దృష్టి పెడుతుంది" అని అని ఆయన తెలిపారు.

ఐఈఈఈ కిట్స్ వరంగల్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్, ఈ అండ్ ఐఈ, అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్ నిర్మలా దేవి ఈ దినోత్సవ టీమ్ టెక్నాలజీ అప్‌గ్రేడ్ కోసం స్టూడెంట్ వాలంటీర్లు, ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్‌లతో రూపొందించబడింది. అందరూ కలిసి గత ఎడిషన్‌ల కంటే ఈ సంవత్సరం వేడుక మరింత పెద్దగా, సాంకేతికంగా ఆకట్టుకునేలా కార్యాచరణ ఉంటుందని వారు హామీ ఇచ్చారు. ఐఈఈఈ డే టీమ్ యొక్క ప్రధాన కర్తవ్యం ప్రపంచ వ్యాప్తంగా ఈరోజును జరుపుకోవడానికి ఈవెంట్‌లు, ప్రయత్నాలను ప్రారంభించడం, ప్రేరేపించడం, సమన్వయం చేయడం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, అకడమిక్ అండ్ రీసెర్చ్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఆర్‌వి చలం, డీన్ అకడమిక్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, ఐఈఈఈ, కిట్స్ వరంగల్, విద్యార్థి శాఖ కౌన్సెలర్ ఆర్ నిర్మలాదేవి, హెడ్, ఈఐఈ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఎం రఘురామ్, హెడ్ అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ డాక్టర్ డి ప్రభాకరా చారి, విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్ ఎం నరసింహారావు, విద్యార్థి ప్రతినిధులుగా బి సుధీంద్రారెడ్డి, ఆర్ కౌశిక్, పి మాధవన్, అయేషా, వంశీ, కె ఇందు, విజ్ఞాన్, అస్లాం, జె శ్రీవల్లి, బి గణేష్, ఎం వినీత్ కుమార్, టి సన్నీ, అధ్యాపకులు, సిబ్బంది,100 విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు పనులకు తట్టమట్టి పోయాలే

**-ఓట్ల కోసం కడియం అబద్ధాల రాజకీయం**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దీలీప్ రెడ్డి**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 3, మనం న్యూస్ :** ఓట్ల కోసమే కడియం శ్రీహరి అబద్ధాలు పలుకుతూ ప్రజలని మోసం చేస్తున్నాడే తప్ప దేవాదుల ప్రాజెక్టు పనులకు అతను తట్టమట్టి కూడా పోయలేదని కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దీలీప్ రెడ్డి అన్నారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ (నర్సింహులు) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కీసర దీలీప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు కు 95 శాతం నిధులు కాంగ్రెస్ హయాంలోనే జరిగినవి అని అన్నారు. ఓట్ల కోసం కడియం అబద్దాలు మాట్లాడుతున్నాడని ఎంపీ, ఎమ్మెల్సీ, మంత్రి, ఉపముఖ్యమంత్రి గా పని చేసినప్పుడు స్టేషన్ ఘనపూర్ ను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పై విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బస్వాగని అనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బుటరెడ్డి శ్రీలత రెడ్డి, ఎస్సి సెల్ మండల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, కళ్లెం డైరెక్టర్ మూర్తి, ఎంపీటీసీ రజిత ఉపేందర్, లింగాల ఘనపురం సర్పంచ్ సాదం మనోహర్, నెల్లుట్ల క్లస్టర్ ఇంచార్జి దామేరా నాగరాజు, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం, లింగాలఘనపురం గ్రామశాఖ బుట్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, నెల్లుట్ల గ్రామ శాఖ బత్తిని అశోక్, కుందారం క్లస్టర్ ఇంచార్జి మందపురం ఉపేందర్, కడకంచి రవి తదితరులు పాల్గొన్నారు

# బుగులు వెంకటేశ్వర స్వామికి అష్టదళ పూజ





**చిల్పూర్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 బంగారు పద్మాలతో స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ గర్భగుల్లో స్వామివారి పాదాల వద్ద 108 బంగారు పద్మాలను ఏర్పాటు చేసి ఆలయ ప్రధానార్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ ల, ఆధ్వర్యంలో అష్టాదళ పాద పద్మారాధన పూజలను వేదమంత్రోచ రణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన స్వామి వారి భక్తులు పోతరాజు లక్ష్మీ సురేష్, వెలదండి శిరీష అశోక్, ఎడ్ల ఆనందరావు మంజుల, పోతరాజు అక్షిత విష్ణు దంపతులు స్వామి వారి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ని లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారికి 108 బంగారు పద్మాలతో అష్టదళ పాదపద్మారతన పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడోత్సవాల్లో ప్రతిభ చాటిన సిద్ధార్థ విద్యార్థులు

### -బహుమతులు అందించిన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి



**చెన్నారావుపేట, అక్టోబర్ 3, మనం న్యూస్ :** మండల స్థాయి క్రీడోత్సవాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి బహుమతులు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. గత నెల 29 ,30 తేదీలలో సూరిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి మండల స్థాయి క్రీడోత్సవాల్లో కబడ్డీలో సీనియర్ విభాగంలో అండర్ 17 జూనియర్ విభాగంలో అండర్ 14 లో ప్రథమ బహుమతి సాధించారన్నారు. నర్సంపేట నిర్వహించే డివిజన్ స్థాయిలో ఆడనున్నట్లు తెలిపారు .అనంతరం విద్యార్థులను బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, పీఈటీలు పొన్నం రమేష్ , ఆరే రాజు, అల్లం రవికుమార్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారాతే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### -ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### -పలు మహిళా సంఘాల వార్షిక మహా సభలో ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ రూరల్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేం దుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. అరేపల్లి వజ్ర గార్డెన్స్ లో గ్రేటర వరంగల్ 3 వ డివిజన్ ఎస్ఎల్ఎఫ్ ల వార్షిక మహా సభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమా నికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికా రత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణలు, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బీఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న విఓఏ ల గౌరవ వేతనాలను పెంచి మహిళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ కి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షురాలు లలితా యాదవ్, స్థానిక కార్పొరేటర్ షిభారాణి – అనిల్ పాల్గొన్నారు.

## ఫార్మసిస్టుల సమస్యల మీద డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కు రిప్రజెంటేషన్




**వరంగల్, అక్టోబరు 3, మనం న్యూస్ :** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫార్మసిస్టుల ముఖ్యమైన సమస్యల మీద డాక్టర్ గడల శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ని మంగళవారం కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. డైరెక్టర్ ఫార్మసిస్టులు అన్ని సమస్యల మీద సానుకూలంగా స్పందించి ఫార్మసిస్ట్స్ అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు.

ఫార్మసిస్టుల ప్రధాన సమస్యలు :

1. నోమెన్ కల్చర్ : ఫార్మసీ ఆఫీసర్ గా మార్చాలని ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మన రాష్ట్ర ఫార్మసిస్టులు అందరికీ డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రెండు రోజుల్లోనే ప్రభుత్వానికి పంపించాలని డిడి సోమశేఖర్ ని, ఓఎస్డి శంకర్ ను, సలావుద్దీన్ ప్లానింగ్ సెక్షన్ ని డిహెచ్ చాంబర్ కు పిలిపించి మా అందరి సమక్షంలోనే ఆదేశించినారు. ఇట్టి ప్రక్రియ అతి త్వరలోనే జరుగుతుందని రాష్ట్ర ఫార్మసిస్టులందరికి హామీ ఇస్తున్నాం.

2. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఫార్మసిస్ట్ గ్రేడ్ వన్ పోస్టుల ప్రమోషన్లను వెంటనే ఇచ్చుటకు సెక్షన్ అధికారుల నుంచి ఫైలు తెప్పించి వారికి డిహెచ్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

3. 38 జిల్లాల్లో గెజిటెడ్ ఫార్మసీ సూపర్వైజర్లు లేనిచోట్ల ఫార్మసీ సూపర్వైజర్ పోస్టుభర్తీ కి హామీ ఇవ్వడం జరిగింది.

4 ఎన్హెచ్ఎం ద్వారా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీలు, 544 జిఓ, టివివిపి, డిఎంఈ, డిఎంఎఫ్టి ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్టుల అందరికీ 100 శాతం బేసిక్ పే, + హెచ్ఆర్ఏ, డిఏ ఇవ్వాలని అలాగే జాబ్ సెక్యూరిటీ ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిప్రజెంటేషన్ ఇచ్చిన వెంటనే డిహెచ్ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఫార్మసిస్టులు అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

5. ఫార్మసిస్టులను ఎవరిని కుడా టెర్మినేట్ చేయొద్దని డిహెచ్ ని కోరుచూ రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. డిహెచ్ స్పందిస్తూ హెల్త్ మినిస్టర్ కి, ప్రిన్సిపల్ సెక్రటరీ కి సానుకూలంగా లెటర్ పంపించి న్యాయం చేస్తా మని హామీ ఇచ్చారు. ఇట్టి విషయాన్ని కమీషనర్, టివివిపి కి కుడా రిప్రజెంటేషన్ ఇవ్వనైనది.

6. రాష్ట్రంలో 750 పోస్టులు వేకెన్సీలు ఉన్నాయని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఆమోదం కూడా ఉందని వెంటనే నోటిఫికేషన్ ఇప్పించుటకు మీరు కూడా సహకరించాలని డిహెచ్ కి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. డిహెచ్ తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బత్తిని సుదర్శన్ గౌడ్, జె సురేష్, గౌరవాధ్యక్షులు జి వేణుగోపాల్ రెడ్డి, జాలిగామ అశోక్ అసోసియేట్ ప్రెసిడెంట్, కోశాధికారి జి యాదయ్య, ఉపాధ్యక్షులు చిలువేరి ఉదయ్ ప్రసాద్, ఎంఎల్ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సత్యం కౌటం, హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ నార్ల వేణు, కొత్తగూడెం జిల్లా నాయకులు వేణు మాధవ్, వరంగల్ జిల్లా నాయకులు ఎస్ సూరయ్య, హైదరాబాద్ జిల్లా నాయకురాలు ప్రియదర్శిని, రంగారెడ్డి జిల్లా నాయకురాలు, సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**టేకుమట్ల, అక్టోబర్ 3, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో పలు గ్రామాలలో మంగళవారం భూపాలపల్లి శాసన సభ్యులు భవన ప్రారంభోత్సవాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డనుండి ప్రజా సంక్షేమాలు నేరుగా రైతులకు చేరాయి రాష్ట్రంలో మారు మూల గ్రామాలలో మిషన్ కాకతీయ చెరువులు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, గ్రామాలలో ప్రకృతి వనాలు, ఎన్నో రకాలుగా గ్రామాలు అభివృద్ధి చెందాయి, కరెంటు సమస్య పోయింది పేదలకు డబుల్ బెడ్ రూములు, వికలాంగులకు మూడు వేల 16 రూపాయల పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయం, టేకుమట్ల బస్ స్టేషన్ ప్రారంభోత్సవం చేశారు. వెలిశాలలో గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, ప్రారంభోత్సవం, గర్మిళ్లపల్లి, రాఘవ పురం పలు గ్రామాలలో అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, పలు గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా అర్సనపెల్లి వెంకటేశ్వరరావు 14 వ వర్ధంతి వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 3, మనం న్యూస్ :** మండల కేంద్రంలో గల సొసైటీలో అర్సనపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ప్రాథమిక వ్యవసాయ సంఘ చైర్మన్ మాట్లాడుతూ ఏవిఆర్ న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని 1957 సంవత్సరంలో స్థాపించాడని అన్నారు. అంతేకాకుండా ఆయన వివిధ గ్రామాల్లో పొదుపు సంఘాలను ప్రారంభించారు. ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య, మండల పార్టీ కన్వీనర్ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ మహమ్మద్ గఫర్, సొసైటీ డైరెక్టర్లు రాజు, మజ్జిగ రాంబాబు, మహేందర్ రెడ్డి, నరేందర్ సొసైటీ సిబ్బంది సీఈఓ రవి, అకౌంటెంట్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు రాఘవులు, రమేష్, కట్ రెడ్డి, అటెండర్లు రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి





**- మేయర్ గుండు సుధారాణి**

**-కమిషనర్‌తో కలిసి మంత్రి పర్యటించు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**వరంగల్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మాత్యులు కేటిఆర్ నగర పర్యటన నేపద్యంలో పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి పర్యటించి ప్రారంభించు, శంకుస్థాపన చేసే ప్రాంతాల్లో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కేఎంసి హెలిప్యాడ్, లాండ్రోమార్ట్, సెకండ్ ట్రాన్స్‌ఫ స్టేషన్, అలంకార్ జంక్షన్, హన్మకొండ బస్ స్టాండ్, డైట్ కళాశాల, ప్రగతి నగర్ లో గల ఎస్‌టిపి, ఖిలా వరంగల్ సభా స్థలి ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ పర్యటన ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా ఖిలా వరంగల్ లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిపి వెంకన్న, సీఎంహెచ్ఓ డా రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్ఓ రమేష్, డిసిపి ప్రకాష్ రెడ్డి డిసీ లు రవీందర్, కృష్ణారావు, ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేట మండల కేంద్రం నుండి

# 60 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిక







**-వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన యువత, మహిళలు...**

**-పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క**

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ మళ్ళీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం...**

**-రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే : సీతక్క**

**గోవిందరావుపేట, అక్టోబర్ 3, మనం న్యూస్ :** గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆద్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని, అలాగే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతు మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గృహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్భంద విద్య, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తా అని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫీ, ఫీజ్ రీ ఎంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ రోజు వివిధ పార్టీల నుండి తన ప్రజా సైన్యాన్ని చేర్పించిన మాజీ నీటి పారుదల సంఘం అధ్యక్షులు సూరినేని సుధాకర్ కి, యువకుడు పెండెం తేజ కి తదితరులు 60 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతిఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 రూపాయలు, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి ఇంటికి, యువ వికాసం పథకం ద్వారా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజ్ రీ - ఎంబర్స్‌మేంట్ మరియు 5 లక్షల వరకు సహాయం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి 10 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతు భరోసా ద్వారా ప్రతి రైతుకు ఏటా 15000 రూపాయలు, కౌలు రైతులకు 12000 రూపాయలు, జాతీయ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయానికి అనుసంధానం చేస్తాం అని ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేసి పేదల పక్షాన నిలబడతాం అని అన్నారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూధన్**



**చెన్నరావుపేట, అక్టోబర్ 3, మనం న్యూస్ :** వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల పాఠశాల , సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో నీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాల చుట్టూ ఎప్పటికప్పుడు దోమల మందు పిచికారి చేయించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమల నివాసాలు లేకుండా టైర్లు, చెత్త కుండీలు, వాడకంలో లేని ప్రతి వస్తువును వెంటనే బయటకు తరలించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రతలు చెప్పాలని, తాగు నీటి ప్లాంట్ ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నంద, హెల్త్ సూపర్ వైజర్ రామెల్, సిబ్బంది శివాజీ, సారియ, సురేందర్, పుష్ప, పాఠశాల హెచ్ ఎం కర్ణకర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ టౌన్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** బల్దియా పరిధి లో గల వర్ధన్న పేట నియోజకవర్గం లోని 3 వ డివిజన్‌లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఆరూరి రమేష్ తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి అనిల్ కుమార్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



**ములుగు, అక్టోబర్ 3, మనం న్యూస్ :** గోవిందరావుపేట మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం ఇమ్మడి రాజమౌళి అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పరామర్శించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, విజయ, బొడిగే జనార్ధన్, పులుసం లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.